TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 280 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.06.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## తెలంగాణలో భూముల ధరల పెంపు..




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు విషయాలపై చర్చించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రు లు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. రాష్ట్రంలోని భూముల ధరలను సవరించాలనీ, వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్న భూములను క్రమబద్ధీకరించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ అవసరాల కోసం తీసుకునే భూములకు చెల్లించే పరిహారం విషయంలో ప్రభుత్వం ఇచ్చే రేటుకు, మార్కెట్ రేటుకు భారీ వ్యత్యాసం ఉండటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. మార్కెట్ విలువలు రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈ నెల 26 కల్లా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరలను సవరిస్తామని తెలిపారు. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామనీ, భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నామని చెప్పారు. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ, దానికి ఇన్‌చార్జీ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని(మదర్ డెయిరీ) నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్‌డీడీబీ చూసుకుంటుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని 19 సబ్‌స్టేషన్ల పక్కనున్న ప్రభుత్వ భూముల్లో 20 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## ఈ నెల 9 నుంచి వీహెచ్ ఆమరణ నిరాహార దీక్ష...



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:బీసీ కుల గణన విషయంలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందంటూ, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి ఆమరణ నిరాహార దీక్షకు దిగబోతున్నట్లు ఆయన ప్రకటించారు. కేంద్రం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తన పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

## ధాన్యం సేకరణలో వేగం పెంచండి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం సేకరణలో వేగం పెంచాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ల్యాండ్ మార్క్ దాటినట్టు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని కలెక్టర్లు, అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కొనుగోలు ద్వారా 1.84 లక్షల మంది రైతుల నుంచి సేకరించామని చెప్పారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ. 2001.96 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. సేకరించిన ధాన్యాన్ని త్వరగా గోదాములకు, ఇతర చోట్లకు పంపించాలని ఆదేశించారు. లేకపోతే వానలకు పంట పాడై రైతులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికే చాలా చోట్ల వానలు పడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కృషి పెరగాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో మరింత కృషి పెరగాలని సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖయూనియన్ కార్యదర్శి సుధాంశ్ పంత్ సూచించారు. సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌తో కలిసి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేద, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అమలవుతున్న ముఖ్య సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించారు. వీటిలో ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ విద్యార్థి స్కాలర్‌షిప్స్ , పౌర హక్కుల రక్షణ వ్యవస్థ, ఎస్సీ, బీసీ హాస్టళ్ల నిర్మాణం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సమగ్ర పునరావాసం, జాతీయ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ వంటి అంశాలున్నాయి. ఈ సందర్భంగా సుధాంశ్ పంత్ మాట్లాడుతూ కేంద్ర పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని ప్రశంసించారు. గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, మరింత కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని వెనుకబడిన, బలహీన వర్గాల సామాజిక-ఆర్థికాభివృద్ధి కోసం నిరంతర కృషి అవసరమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించిన పెండింగ్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరింత ఆర్థిక సహాయం పొందడానికి ఆస్కారం ఉందని, దీని ద్వారా అర్హులైన లబ్దిదారులకు మరింత విస్తృత ప్రయోజనాలు అందుతాయని పేర్కొన్నారు. తెలంగాణ పేరెంటల్ సపోర్ట్ చట్టాన్ని ఒక ప్రగతిశీల చర్యగా ప్రశంసిస్తూ, సామాజిక రక్షణలో ఇది ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న వివిధ కేంద్ర పథకాల ప్రస్తుత స్థితిపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, కొనసాగుతున్న కార్యక్రమాలు,

అమలు విధానాలను వివరించడంతో పాటు, కేంద్రం నుంచి మద్దతు అవసరమైన కొన్ని విధాన ప్రక్రియ సంబంధిత అంశాలను కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో పాటు ఎస్సీ, బీసీ, వికలాంగుల సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ



హైదరాబాద్ .అమృత్ తెలంగాణ: విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణ కు సంబంధించిన కమిషన్ నివేదికను సీబీఐకు అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేసులో ప్రధానంగా అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలుండటం తో నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్టు వివరించింది. జస్టిస్ మదన్ బి.లోకూర్ నేతృత్వంలోని కమిషన్ మొత్తం 114 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందనీ, 2025 జనవరి 4న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ నివేదికపై తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించిందని తెలిపింది. ఆ తర్వాతనే సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు విషయాలపై చర్చించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రు లు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

రాష్ట్రంలోని భూముల ధరలను సవరించాలనీ, వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్న భూములను క్రమబద్ధీకరించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ అవసరాల కోసం తీసుకునే భూములకు చెల్లించే పరిహారం విషయంలో ప్రభుత్వం ఇచ్చే రేటుకు, మార్కెట్ రేటుకు భారీ వ్యత్యాసం ఉండటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. మార్కెట్ విలువలు రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈ నెల 26 కల్లా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరలను సవరిస్తామని తెలిపారు. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామనీ, భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నామని చెప్పారు. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ, దానికి ఇన్‌చార్జి మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని(మదర్ డెయిరీ) నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్‌డీడీబీ చూసుకుంటుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని 19 సబ్‌స్టేషన్ల పక్కనున్న ప్రభుత్వ భూముల్లో 20 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

కరీంనగర్.అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, నేరాల్లో రాష్ట్రం బీహార్, ఉత్తరప్రదేశ్‌తో పోటీ పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులో జరిగిన దోపిడీ, కాల్పుల నేపథ్యంలో సోమవారం ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ”ప్రభుత్వం, పోలీసులు ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం, సోషల్ మీడియా పోస్టులకు వేధించడంపై చూపే శ్రద్ధ.. ప్రజల భద్రతపై చూపడం లేదు. కరీంనగర్‌లో పట్టపగలు తుపాకులతో వచ్చి దోపిడీ చేయడం అత్యంత దుర్మార్గం. ఘటన జరిగి 32 గంటలైనా నిందితులను పట్టుకోకపోవడం పోలీసు వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం’ అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కరీంనగర్‌ను సేఫ్ సిటీగా మార్చేందుకు 769 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించామని, గంగుల కమలాకర్ చొరవతో వేల సంఖ్యలో కెమెరాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నేడు నేరగాళ్లకు పోలీసులంటే భయం లేకుండా పోయిందని, దుండగులు పారిపోయింది పోలీసుల భయంతో కాదనీ.. షాపు సిబ్బంది చనిపోయారని భావించి మాత్రమే’ అని అన్నారు.

బండి సంజయ్ వైఖరిపై ప్రశ్నలు



‘నగల దుకాణంలో నలుగురు సిబ్బందికి తుపాకీ గాయాలైతే, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల్లో ఒక్కరికైనా బాధితులను చూసే సమయం లేదా? కేంద్ర మంత్రి బండి సంజరుకి శవాలమీద రాజకీయాలు తప్ప ఏమీ తెలియదు. రాష్ట్రంలో దోపిడీ జరిగితే హోంశాఖను, రేవంత్‌రెడ్డిని నిలదీయాల్సింది పోయి బీఆర్ఎస్‌పై పడతారేంటి? రేవంత్‌రెడ్డిపై సంజరుకి అంత ప్రేమ ఎందుకు?’ అని కేటీఆర్ ప్రశ్నించారు.

# రైతు అభివృద్ధికి ఉద్యాన పంటలే దారి : మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

## హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో ఘనంగా 'రైతు వారోత్సవాలు'



హార్టికల్చర్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఉద్యాన పంటలే కీలకమని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం స్థానిక హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు వారోత్సవాలు' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్మన్ బండారి అనూషతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని వాతావరణ పరిస్థితులు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉండటంతో దీన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దీని ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చన్నారు. హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల సూచనలను రైతులు పాటించాలని సూచించారు.అలాగే ఆయిల్ పామ్ లేదా పండ్ల తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు, అల్లం, పసుపు వంటి పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి రైతులకు కూరగాయల విత్తనాల కిట్లు, ఆయిల్ పామ్ అగ్రిమెంట్ పత్రాలను పంపిణీ చేసి, సుగంధ ద్రవ్యాల స్టాల్స్‌ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సయ్య, వివిధ మండలాల రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 5, 2026: కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మిట్టపల్లిలో గల శ్రీరామ రైస్ మిల్, శివరామకృష్ణ రైస్ మిల్, గుల్లకోటలో గల శ్రీరామచంద్ర రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైస్ మిల్లుల నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జన్నారం మండలంలోని పొన్కల్, రెండ్లగూడ, మొర్రిగూడ, దండేపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు నిబంధనల ప్రకారం తాలు, తప్ప, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎఫ్ ఏ క్యూ నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతి సౌకర్యాలు త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచిన ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, హస్క్ రిమూవర్స్, ఇతర సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జన్నారంలో గల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ గోదామును పరిశీలించి మండల కేంద్రంలో గల రాఘవేంద్ర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ వ్యవసాయ సాగుతో అధిక దిగుబడి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 5, 2026: వ్యవసాయ సాగులో శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యాన పంటల, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి హాజరై చెన్నూరు నియోజకవర్గ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో శాస్త్రీయ పద్ధతులను తబలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట సాగు చేయడం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి వ్యాపార, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని, ఒకే రకమైన పంట సాగు చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో రా రైస్ కు డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో రైతులు సన్న రకం వడ్ల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారాహాఁహాఁఆర్థికంగా లబ్ధి పొందవచ్చని, తక్కువ సాగునీటిని వినియోగించి అధిక దిగుబడి పొందే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి, సాగు విధానం, పంటల రకాలు ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ పంట సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని తెలిపారు. పంట సాగు సమయంలో అవసరం మేరకు మాత్రమే యూరియా, డి ఎ పి వినియోగించాలని, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు అందుబాటులో ఉంటారని, పంట సాగులో ఏమైనా అవసరమున్నట్లయితే అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన కిట్లను అందజేశారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.హాఁహాఁఅభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగాహాఁహాఁపూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని సోమనపల్లిలో తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీసీసీ ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోళ్లు



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) పరిధిలోని వివిధ గిరిజన ప్రాథమిక మార్కెటింగ్ సహకార సొసైటీ (జీపీసీఎంఎస్) ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ఉత్పత్తుల కొనుగోళ్లు చేపట్టినట్లు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆదిలాబాద్ సొసైటీ ఆధ్వర్యంలో సేకరించి, నిల్వా చేసిన తేనె ను పరిశీలించారు. ఇప్పటివరకు జీసీసీ ద్వారా 25 క్వింటాళ్ళ తేనె ను, 122 క్వింటాళ్లు ఇప్పపువ్వు సేకరించినట్లు తెలిపారు. ఆదివాసీలు, గిరిజనులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మధ్య దళారులకు అమ్మి మోసపోకుండా జీసీసీ డీఆర్ డిపోల వద్ద, సొసైటీ కార్యాలయాల వద్ద విక్రయించి రశీదు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మేనేజర్ ఇస్తారి, సిబ్బంది గోవిందరావు, రమేష్, సవాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జీసీసీ ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాలు

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో జొన్నలు కొనుగోలు చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా మార్క్ ఫెడ్ జిల్లా అధికారి మహేష్ కుమార్ ని కలిసి జీసీసీ కి కొనుగోలు కేంద్రాలు కేటాయించాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 5 లేదా 6 కొనుగోలు కేంద్రాలు కేటాయిస్తామని మార్క్ ఫెడ్ జిల్లా అధికారి హామీ ఇచ్చినట్లు సందీప్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు అటవీ ఉత్పత్తుల సేకరణ కే పరిమితం అయిన గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఈ నిర్ణయం తో ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలులో కూడా ప్రవేశించ నున్నది. దీనివలన జిల్లా రైతులకు మేలు జరగటం తో పాటు సకాలం లో రైతుల పంట విక్రయించటానికి అవకాశం ఉంది. సందీప్ కుమార్

డివిజనల్ మేనేజర్, జీసీసీ అధికారులు పాల్గొన్నారు

# పదో ఫలితాల్లో సాయి స్మృతి ప్రతిభ.. రైతు కుటుంబానికి గర్వకారణం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రతిభకు వేదికలేనని జైనథ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ల సాయి స్మృతి మరోసారి నిరూపించింది. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలోని అన్ని జెడ్పీ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి 96 శాతం ఫలితాన్ని నమోదు చేసింది. సాయి స్మృతి సాధించిన ఘనతపై జిల్లా యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన లక్ష్యం, కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టమేమీ కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందనడానికి సాయి స్మృతి ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఇతర విద్యార్థులు కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డికి సన్మానం చేసిన ఎంపీడీవో కృష్ణవేణి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డిని మంగళవారం మావల ఎంపీడీవో కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చైర్మన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అభినందనలు తెలిపారు.చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం సమర్థంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మావల పంచాయతీ సెక్రటరీ దుర్గయ్య, బట్టి సార్గం పంచాయతీ సెక్రటరీ మహేందర్, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, బట్టి సార్గం సర్పంచ్ మిట్టపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సిబ్బంది ధర్మేందర్, ప్రవీణ్, ఖాన్ షబ్బీర్, భూమన్న, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డికి సన్మానం చేసిన డాక్టర్ రామారావు రాథోడ్ వెటర్నరీ మరియు అనిమల్ హస్బెండరీ ఆఫీసర్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డిని మంగళవారం డాక్టర్ రామారావు రాథోడ్ వెటర్నరీ మరియు అనిమల్ హస్బెండరీ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చైర్మన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ దూదిరామ్ రాథోడ్, రవికుమార్ సీనియర్ అసిస్టెంట్ అధికారులు పాల్గొని అభినందనలు తెలిపారు.చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం సమర్థంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

# హెచ్‌ఎంటీ కాలనీలో సీసీటీవీ కెమెరాలపై అవగాహన

అమృత్ తెలంగాణ : నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌ఎంటీ కాలనీలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీటీవీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నాచారం పోలీస్ ఎస్‌హెచ్‌ఓ ధనుంజయ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాన్‌సింగ్, ఎస్‌ఐ విజయ హాజరై ప్రజలకు సూచనలు చేశారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





జగిత్యాల అమృత్ తెలంగాణ మే 05: తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా ఉద్యాన పంటల సాగు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల ,

ప్రత్యామ్నయ పంటల సాగు కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఎ ఎం సి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, జిల్లా అధికారి లత, ప్రజా పాలన స్పెషల్ఆఫీసర్,రమేష్,ఎంపీడీవో విజయ లక్ష్మి,అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాతి,లోహియా కంపెనీ జనరల్ మేనేజర్ మురళీధర్,జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులు,రైతులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 5, 2026: రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

మంగళవారం జిల్లాలోని భీమారం మండలం పోలంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ,హొతూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసినహొహొధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలని అన్నారు. సిఎంఆర్ కు సంబంధించిన వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీలో వెనుకబడిన మిల్లర్లు, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అన్ని మిల్లులలో, మిల్లులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

రికార్డుల నిర్వహణకు సంబంధించి అధికారులు, మిల్లర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. సీఎంఆర్ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యపు సంచులు ఉంచడానికి తగిన గోదాములు ఇతరత్రా ప్రదేశాలు అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా ధాన్యపు సంచులను తరలించాలన్నారు.

ఎట్టి పరిస్థితుల్లో ధాన్యపు సంచులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంపుపై ప్రత్యేక దృష్టి

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## అవగాహన సదస్సులో ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్






అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా అచ్చంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుపై ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్య లక్ష్మి ఫంక్షన్ హాల్ లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. నాగర్ కర్నూలు జిల్లాలో 51 వేలు ఎకరాలలో ఉద్యానవన పంటలు సాగవుతున్నాయి. ఆయిల్ ఫామ్ తోటలు 8,200 ఎకరాలలో సాగు చేశారు. ఆయిల్ ఫామ్ తోటలు సాగులు మరింత పెంచేందుకు రైతులు ఆసక్తి చూపించాలన్నారు. ఉద్యానవన పంటలు సాగు చేసేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ప్రధాన మంత్రి కృషి ధన్ ధన్య యోజన కింద అందుబాటులో ఉన్న వివిధ పథకాలు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాల గురించి వివరించారు. సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మరింత దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు సి. మధుసూదన్ రెడ్డి, పోకల మనోహర్, నరసింహారావు, ఏ డి ఏ చంద్రశేఖర్, కే.వి.కే పాలెం నుండి సిద్ధప్ప ఆగ్రోనామిస్ట్ , మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన క్షేత్ర అధికారి గోవర్ధన్ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

అమృత్ తెలంగాణ : ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా పని ప్రదేశంలో టెంట్లు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అదేవిధంగా పనిముట్లు అందజేయాలని అన్నారు. కూలీలకు రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలని, 200 పని దినాలు కల్పించాలని కోరారు.

# మొన్నటి అసెంబ్లీ ప్రస్తావనవల్లే రైతులకు నష్ట పరిహారం

## రాజురా రైతులకు 1కోటి 18 లక్షల భూ నష్టపరిహారం అందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ !



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నేరడిగొండ మండలంలోని రాజురా గ్రామంలో 2012 లో నిర్మానించిన చెరువు వల్ల భూమి కోల్పోయిన రైతులకు మొదటి విడతగా నాటి కెసిఆర్ ప్రభుత్వ హయం 2014లో 50% నిధులు విడుదల చేయగా రెండవ విడతగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అసెంబ్లీ లో ప్రస్థావించడం వల్ల నేడు రాజురా రైతులకు 1 కోటి 18 లక్షల రూపాయలు రైతులకు నష్ట పరిహారం అందడంతో స్థానిక రైతులు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.!! ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, నాయకులు,రైతులు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి. మీడియా సమావేశం



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 05: రైతులు మద్దతు ధర రాకపోవడంతో పాటు కనీసం ధాన్యం కొనుగోలు కూడా చేయడం లేదని కడుపు మండి రోడ్డు ఎక్కారు.నిన్నటి వరకు సోయి లేదు..పూడూరు లో రైతుల ధర్నా తో అధికారుల్లో చలనం వచ్చింది.. గతేడాది జగిత్యాలలో 4 లక్షల ధాన్యం సేకరణకు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 20 వేలు క్వింటాళ్ల ధాన్యం సేకరించారు. నిజామాబాద్ లో 7 లక్షల లక్ష్యం అయితే 4 లక్షలు కొనుగోలు చేశారు.వరి ధాన్యం, మొక్క జొన్న కొనుగోలు కు కనీసం ముందస్తు ప్రణాళిక లేదు.రైతు లు రోడ్డు ఎక్కడానికి కారణం మీరు కాదా అని నిలదీశారు గత ప్రభుత్వం పరిమితి పై ఆంక్షలు లేకుండా కొనుగోలు చేశారు. రెండు వారాలు గడుస్తున్న మొక్క జొన్న ఎక్కడికక్కడ నిల్వ ఉంది.గత ప్రభుత్వంతో పోలిక ఏమిటి.రైతు బంధు పది వేలు ఇచ్చారు రేవంత్ రెడ్డి చెబితే ప్రజలు నమ్మరు అని రాహుల్ గాంధీ తో డిక్లరేషన్ చేపిస్తే మూడు పంటల రైతు భరోసా ఎగ్గొట్టారు.రుణ మాఫీ సగం ఎగ్గొట్టారు.పంటల బీమా అమలు కు కేంద్ర ప్రభుత్వం 25 శాతం తో రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం ప్రీమియం చెల్లించలేక పంటల బీమా అమలు లేదు.ఉన్నది మాట్లాడితే ఎందుకు ఉలిక్కి పడుతున్నారు..ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక కోసమే బీ ఆర్ ఎస్ లో చేరాను..ప్రజా పాలన నెపం తో ప్రజలను వంచిస్తుంటే, ప్రశ్నించే గొంతుక గా బీ ఆర్ ఎస్ పార్టీ చేరాను..ఆనాడు అయిన..ఈనాడు అయిన ప్రజల పక్షనా ప్రశ్నించే గొంతుకగా పోరాడుత..కోడిమ్యాల 20 కేంద్రాలు ఉంటే నాలుగు కేంద్రాల్లో మాత్రమే నాలుగు కేంద్రాల్లో మాత్రమే ప్రారంభించారు.విమర్శలతో సమస్యలు పరిష్కారం కావు..రైతుల కోసం ఏ విమర్శనైనా భరించేందుకు సిద్ధం గా ఉన్నాం..రైతులకు ధాన్యం సేకరణలో ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టండి..తేమ శాతం తగ్గిపోయి బరువు తగ్గి పోవడానికి బాధ్యులు ఎవరు..తూకం వేసిన తర్వాత 24 గంటల్లో ఆన్ లోడ్ కావాలి.. క్వింటాల్ కు 200 చొప్పున ఎకరానికి 6000నష్టపోతున్నారు.రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. ప్రజా వంచన పాలన కొనసాగుతోంది..రైతు బంధు ఎగ్గిడితే, రైతు కూలీలకు నెలకు 1000 ఎగ్గొడితే సమర్ధించలేక..రేవంత్ రెడ్డి ప్రజా వంచన కు వంత పాడలేక రెండేళ్లు అధికార పార్టీని వదులుకొని, ప్రజల పక్షాన నిలబడ్డాను.కోత లేకుండా 40 కిలోలు 600 గ్రామాలతో ధాన్యం కొనుగోలు చేయాలి.తూకం వేసిన ధాన్యం 24 గంటల్లో ఆన్ లోడ్ చేయాలి..ధాన్యం బరువు తగ్గితే ప్రభుత్వం భరించాలి అని అన్నారు సమావేశంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# వడ్ల కేంద్రాలను పరిశీలించిన.మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 05: జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం కేంద్రం బట్టపల్లి పోతారం గ్రామాలలో వడ్ల కేంద్రాలను పరిశీలించారు. మాజీ మంత్రి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి. మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ బి ఆర్ ఎస్ శ్రేణులు వివిధ హోదాలో ఉన్న నాయకులుపాల్గొన్నారు వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...నెలరోజుల నుండి వడ్ల కేంద్రాలలో వడ్లు అలాగే ఉంటున్నాయి ఇప్పటికి తూకం మొదలు కాలేదు అమాలి లేరు వడ్ల కొనుగోలు పైన ప్రభుత్వానికి ముందు చూపు లేదు మ్యాచర్ 16 ఉన్నప్పుడు తూకం వేసిన అది ఆన్లోడ్ అయ్యే సమయానికి 12 , 10 మ్యాచర్ ఉంటుంది ధాన్యం బరువు తగ్గిపోవడం వలన రైతు నష్టపోతున్నారు ఆ నష్టం రైతు పైన వేయకుండా ప్రభుత్వం భరించాలి కొనుగోలు కేంద్రంలో తూకం వేసినప్పుడు ఉన్న బరువుతోనే వారికి చెల్లించాలి అమాలి ఇబ్బంది లేకుండ వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు

# బాసర ఐఐఐటిలో విద్యార్థులకు నైపుణ్యాత్మక విద్యా బోధన అందించాలి : జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా



అమృత్ తెలంగాణ బాసర న్యూస్ బాసర ఐఐఐటీలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, యూనివర్సిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన విభాగాలు, మొత్తం విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న విద్యా విధానం, అధ్యాపకుల వివరాలు, వసతి సౌకర్యాలు, సదుపాయాలు, విద్యార్థులు సాధించిన విజయాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, క్యాంపస్ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా బోధనలో ఆధునిక, సులభతర పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధన సాగించాలని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను అందించాలని పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం, సురక్షితమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. యూనివర్సిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం యూనివర్సిటీ అధికారులు జిల్లా కలెక్టర్ ను, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పవన్ చంద్ర, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్.!

అమృత్ తెలంగాణ హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. విమానం టేకాఫ్ అయిన కేవలం అరగంట వ్యవధిలోనే పైలట్లు సాంకేతిక లోపాన్ని గుర్తించారు. దీంతో ఏమాత్రం రిస్క్ తీసుకోకుండా వెంటనే అప్రమత్తమై, విమానాన్ని తిరిగి విమానాశ్రయానికి మళ్లించి సేఫ్‌గా ల్యాండ్ చేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో ఉన్న ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని ఎయిర్‌పోర్ట్ అధికారులు ధృవీకరించారు.

# ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ఏవి ?



అమృత్ తెలంగాణ : పేదలకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. కూలీ అందిస్తూనే పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. పనిచేసేటప్పుడు ప్రమాదం జరిగితే చికిత్స కూడా అందించాల్సి ఉంటుంది. పని చేస్తున్న కూలీలకు పనిముట్లు కూడా అందించాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రారంభంలో పనిముట్లు అందించారు. ఆ తర్వాత ఇప్పటి వరకు పనిముట్లు ఇచ్చిన దాఖలాలు లేవు. దీంతో పని చేసే కూలీలే పనిముట్లు కొనుగోలు చేస్తూ పనులు చేపడుతున్నారు. దీంతో కూలీలకు అదనపు భారం పడుతోంది. గత కొన్నేళ్లుగా ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పనిముట్లు అందక, బయట సొంతంగా కొనుగోలు చేయాల్సి వస్తోందని కూలీలు వాపోతున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నా, పని ప్రదేశంలో టెంట్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి కనీస సదుపాయాలు కల్పించడం లేదు. వేసవిలో కూడా మండుటెండల్లో పనిచేయడం వల్ల కూలీలు అనారోగ్యానికి గురవుతున్నారు. నిబంధనల ప్రకారం, 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో పనులు ఉంటే రవాణా భత్యం, వేసవిలో పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి, కానీ అవి ఆచరణలో కనిపించడం లేదు.

జిల్లాలో 5.17 లక్షల మంది కూలీలు..

జిల్లాలో 23 మండలాల పరిధిలో 5.17 లక్షల మంది కూలీలు ఉన్నారు. జిల్లాలో 2.49 లక్షల జాబ్‌కార్డులు, క్రియాశీలక జాబ్‌కార్డులు 1.67 లక్షలు ఉన్నాయి. ఇందులో 2.88 లక్షల మంది కూలీలు పని చేస్తున్నారు. గతంలో పథకం ప్రారంభించిన సమయంలో కూలీలకు అవసరమైన గడ్డపారలు, తట్టలు,పారలు సరఫరా చేసింది. కూలీలు చెరువుల్లో పూడికతీత, పంట కాలువలు, కందకాలు, గుంతలు తవ్వడం తదితర పనులకు వినియోగించేవారు. అయితే గత పదేళ్లుగా పనిముట్ల పంపిణీ లేదు. దీంతో ఉపాధి పనికి వెళ్తున్న కూలీలకు ఆర్థికంగా ఇబ్బందిగా మారింది. ప్రతి ఏటా కూలీలు పనిముట్లను కొనుగోలు చేయాల్సి వస్తుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని కూలీలు వాపోతున్నారు. చాలీచాలని కూలీతో పని చేస్తున్నా అదనంగా పనిముట్లను కొనుగోలు చేయాల్సి వస్తుండడంతో మరింత భారంగా మారుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు గతంలో ఇచ్చినట్లుగా పనిముట్లను పంపిణీ చేయాలని కూలీలు కోరుతున్నారు.

సరఫరా లేదు: ఏపీఓ రింగు కృష్ణయ్య

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పనిముట్లను ప్రభుత్వం పంపిణీ చేయడం లేదు. గతంలో కూలీలకు పనిముట్లు ఇచ్చారు.గత కొన్ని సంవత్సరాల నుంచి పంపిణీ నిలిచిపోయింది. ప్రభుత్వం సరఫరా చేసినట్లయితే కూలీలకు అందజేస్తాం.

# ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్, భవేశ్ మిశ్రా త్రాగునీటి అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎవరికి ఎట్టి పరిస్థితుల్లో త్రాగునీటి కొరత రాకూడదని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు అంతా గతంలో నీటి సమస్య ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి, నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటి సరఫరా లో ఆటంకాలు ఎదురైతే, సమస్యలు తీర్చేందుకు తగు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే కడెం ప్రాజెక్టు అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం పూర్తయ్యేలోపు గేట్లకు సంబంధించి ఏవైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటినుంచి గేట్ల మరమ్మత్తుల చర్యలు పూర్తిచేస్తే వర్షాకాలం ఎటువంటి ఇబ్బంది కలగదని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఇరిగేషన్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం)కు కో-ఆప్షన్ సభ్యత్వం కల్పించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

## కల్లూరి మల్లేశం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు





అమృత్ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ సీపీఐ(ఎం)కి కో-ఆప్షన్ మెంబర్ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆలేరు మున్సిపాలిటీకి చెందిన కో-ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నుంచి కో-ఆప్షన్ సభ్యులుగా ఎంపికైన ఇంతియాజ్ ఇర్ఫానా, ఎమ్మెల్యే సమక్షంలో మున్సిపల్ కమిషనర్ చేత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కుదిరిన పొత్తును గౌరవిస్తూ సీపీఐ(ఎం)కి ఈ అవకాశాన్ని కల్పించినందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీపీఐ(ఎం)కి వచ్చిన ఈ అవకాశంతో ప్రజా సమస్యలపై పాలకవర్గంలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సీపీఐ(ఎం) పార్టీ ముందుంటుందని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# రామకృష్ణను పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండల వడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణ గారికి ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడి,నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్న విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యక్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఆయన వెంట నాయకులు ఉన్నారు

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వయంగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్‌ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com